## నేడు స్పాట్ అడ్మిషన్లు

వీణవంక, జూన్ 20: మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి శుక్రవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఘన్ముక్ల ఆదర్శ పాఠశాల 6వ తరగతిలో ప్రవేశం కోసం పరీక్ష రాసిన విద్యార్థులు పరీక్ష హాల్‌టికెట్, ఆధార్ కార్డుతో హాజరుకావాలని సూచించారు. స్పాట్ అడ్మిషన్స్ తర్వాత మిగిలిన ఖాళీలను ప్రత్యేక పరీక్ష నిర్వహించి భర్తీ చేస్తామన్నారు.

**WANTED TEACHERS**
We require Teachers to teach 8th, 9th & 10th Classes **Hindi.** Attractive salary will be offer for right candidate.
Vishwa Bharathi High School
NTPC, RAMAGUNDAM
Cell: 998 998 9492

**PUBLIC NOTICE**
Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Siddapalli Manjula, W/o. Mahipal Reddy, Age: 48 years, Occ: House hold, R/o: H.No. 1-93, Kistampeta village Veenavanka mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 (Seven days) from the date of this notice otherwise, later objections will not bind my client in this regard
**SCHEDULE OF THE PROPERTY**
In Mahathma nagar locality Thimmapur village, survey number 452/M/1/1, open place 196.77 Square yards OR 164.49 Square meters, bounded on:
East: 30 feets width Way
West: Open place of Kethireddy Malla Reddy
North: Open place of Sollu Rajavva
South: Open place of Kottala Lavanya
is situated Thimmapur village and mandal of Karimnagar dist
Date: 20-06-2024
Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

**PUBLIC NOTICE**
Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Varanganti Srinivas, S/o: Komuraiah, Age: 47 years, Occ: Private employee, R/o: H.No. 12-1-51, Abadi Jammikunta village H/o: Jammikunta village and mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 (Seven days) from the date of this notice otherwise, later objections will not bind my client in this regard
**SCHEDULE OF THE PROPERTY**
In Abadi Jammikunta H/o: Jammikunta village & Municipality limits, a RCC slab and tin sheet roof house bearing number 12-1-51/1, total place to an extent of 215.56 Square yards its equivalent to an extent of 180.21 Square meters, in which a constructed RCC slab house was to an extent of 635.36 Square feets, tin sheet roof house was to an extent of 159.88 square feets, and open place to an extent of 127.20 Square yards within the boundaries bounded on:
North: Open place of Dayyala Srinivas & Dayyala Ramesh
South: House of Gajula Venkateshwarlu and Open place of Dayyala Srinivas
East: Municipal Road
West: House of Dayyala Srinivas and Open place,
is situated Abadi Jammikunta H/o: Jammikunta village and mandal of Karimnagar dist
Date: 20-06-2024
Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

నమస్తే తెలంగాణ CLASSIFIED
**EDUCATION**
★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# నేషనల్ హైవే పనుల్లో వేగం పెంచాలి

- వెంటనే భూ సేకరణ పూర్తి చేయాలి
- కలెక్టర్ పమేలా సత్పతి
- హైవే అథారిటీ, రెవెన్యూ, అటవీ శాఖాధికారులతో సమీక్ష

సమీక్షా సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్

కలెక్టరేట్, జూన్ 20: కరీంనగర్-జగిత్యాల నేషనల్ హైవే పనుల్లో వేగం పెంచాలని, ఇందులో భాగంగా రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులు చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. గురువారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ రహదారుల నిర్మాణ ప్రగతిపై నేషనల్ హైవే అథారిటీ అధికారులు, రెవెన్యూ, అటవీ శాఖాధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారి నిర్మాణ పనులను స్పీడప్ చేయాలన్నారు. సమస్యలు తలెత్తిన చోట సమన్వయంతో పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పరిహారాన్ని సత్వరమే నిర్వాసితులకు అందజేయాలని స్పష్టం చేశారు. పనుల నాణ్యతలో రాజీ పడద్దని, నిరంతరం పర్యవేక్షించాలని, భూసేకరణతో పాటు రహదారి నిర్మాణ పనుల విషయంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని నిర్దేశించారు. ఇందులో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, నేషనల్ హైవే అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాధవి, ఆర్డీవో కుందారపు మహేశ్వర్, డీఎఫ్‌వో బాలమణి, ఎన్‌హెచ్‌ఏటిక్ మేనేజర్ లింగయ్య పాల్గొన్నారు.

శంకర్‌ను సత్కరిస్తున్న టీఎన్జీవోస్ నాయకులు

## జాలరి శంకర్‌కు టీఎన్జీవోస్ సత్కారం

కొత్తపల్లి, జూన్ 20: మూడు రోజుల క్రితం ఎల్ఎండీలో జారిపడిన ఇద్దరు చిన్నారులను రక్షించిన జాలరి శంకర్‌ను టీఎన్జీవోస్ నాయకులు గురువారం ఘనంగా సత్కరించారు. ప్రమాదం జరిగిన వెంటనే ధైర్య సాహసాలతో ఇద్దరు పిల్లలను కాపాడిన శంకర్ మనందరికీ ఆదర్శప్రాయుడని టీఎన్జీవో అధ్యక్షుడు దార్నం శ్రీనివాస్‌రెడ్డి కొనియాడారు. ఇక్కడ టీఎన్జీవో కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్, సీహెచ్ జోయల్, సర్దార్ హర్మేందర్‌సింగ్, మారుపాక రాజేశ్, భరద్వాజ్, పోలు కిషన్, రవీందర్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, రాజేశ్వరరావు, వెలిచాల సుమంత్‌రావు, నేరెళ్ల కిషన్, కోట రామస్వామి, నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## ముగ్గురు విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసు

కమాన్‌చౌరస్తా, జూన్ 20 : శాతవాహన యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న డిగ్రీ రెండో, నాలుగో సెమిస్టర్ పరీక్షల్లో కాపీయింగ్ చేస్తూ పట్టుబడ్డ ముగ్గురిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరీంనగర్‌లోని శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో పరీక్షకు హాజరైన ఒకరు, వేములవాడ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఒకరు, సిరిసిల్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒకరు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడ్డారని తెలిపారు.

## అల్ఫోర్స్‌లో జాతీయ శరణార్థుల దినోత్సవం

కమాన్‌చౌరస్తా, జూన్ 20 : కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్‌లో జాతీయ శరణార్థుల దినోత్సవాలను చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచంలో మానవాళికి అన్ని రకాలుగా సహాయపడాలనే సదుద్దేశంతో శరణార్థులకు ఆపన్నహస్తం అందించే ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

ముకరంపుర, జూన్ 20: నగరంలోని కమాన్ ఫీడర్‌లో లైన్ మెయింటెనెన్స్ పనులు చేపడుతున్నందున శుక్రవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు కోతిరాంపూర్, పోచమ్మ వాడ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కరీంనగర్ టౌన్-2 ఏడీఈ సాయినేని నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## అధ్యక్షుడిగా సుధాకర్

చిగురుమామిడి, జూన్ 20: మండలంలోని చిన్న ముల్కనూర్‌లో కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడిగా కయ్యం సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం గ్రామంలో సమావేశం నిర్వహించి ఆయనను ఎన్నుకున్నారు. ఇందులో డైరెక్టర్లు పైడిపల్లి సతీశ్, పందిపెల్లి శ్రీనివాస్, జెట్టి తిరుపతి, మకుటం శ్రీనివాస్, భూస బాలయ్య, పైడిపల్లి లక్ష్మి, కయ్యం రవి, పైడిపల్లి మల్లయ్య, మధుసూదన్‌రెడ్డి, జెట్టి రాజు ఉన్నారు.

## బీఆర్ఎస్ మహిళా నాయకురాలి మృతి

చిగురుమామిడి, జూన్ 20: మండలంలోని రామంచ బీఆర్ఎస్ మహిళా గ్రామ శాఖ అధ్యక్షురాలు సిద్దెంకి సరవ్వ (40) కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో గురువారం చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె కొంతకాలం కిందట అనారోగ్యం బారిన పడడంతో కుటుంబసభ్యులు దవాఖానలో చేర్పించారు. ఈ క్రమంలో పరిస్థితి విషమించి మరణించింది. ఆమె మృతిపై మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్, ఎంపీపీ కొత్తవినీతా శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు గీట్ల తిరుపతిరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

## ఇసుక లారీ సీజ్

గన్నేరువరం,జూన్20: అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న లారీని గురువారం మండలంలోని గుండ్లపల్లి రాజీవ్ రహదారిపై పట్టుకున్నామని ఎస్ఐ నరేశ్ తెలిపారు. ఎక్స్‌కవేటర్, లారీని సీజ్ చేసి డ్రైవర్లను అదుపులోకి తీసుకొని లారీ, ఎక్స్‌కవేటర్ల ఓనర్లు, ఇసుకను డంపు చేసిన చింతల అనిల్ పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## మాత్రలు వేయించాలి

సైదాపూర్, జూన్20: 19 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ నివారణ మాత్రలు వేయించాలని ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని వెన్కేపల్లి జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణిస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఓదెలు ఉన్నారు.

## మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

తిమ్మాపూర్, జూన్20: రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 25న కొత్తపల్లి సాయిరాం గార్డెన్స్‌లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఈడీతో ఆర్ఎంల భేటీ

తెలంగాణచౌక్,జూన్20: నూతనంగా నియమితులైన ఆర్టీసీ వరంగల్, ఖమ్మం రీజియన్ల మేనేజర్లు విజయభాను. సరిరాంలు గురువారం కరీంనగర్‌లోని ఈడీ కార్యాలయంలో ఈడీ వినోద్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. వారిని ఈడీ అభినందించారు.

పోచంపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే

## ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్ రూరల్, జూన్ 20: విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆకాంక్షించారు. గురువారం ఎమ్మెల్యే పోచంపల్లి మోడల్ స్కూల్, దేవంపల్లిలోని సోషల్ వేల్ఫేర్ స్కూల్ విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. అలాగే పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలను అందజేశారు. మోడల్ స్కూల్ ఆవరణలోని స్థలంలో కూరగాయల సాగు కోసం ఎమ్మెల్యే ట్రాక్టర్‌తో దుక్కి దున్నారు. పాఠశాల ఆవరణలో ఉన్న కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, ఇంకా నిర్మాణ పనులనుపరిశీలించారు. విద్యార్థులకు బస్సు సౌకర్యం, పాఠశాల దారి విషయమై ఎమ్మెల్యే దృష్టికి ప్రిన్సిపాల్ అర్చన ప్రియదర్శిని తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఫోన్‌లో ఆదేశించారు. 2023-24లో ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు సెలెక్ట్ అయిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం లక్ష్మీపూర్‌లో నిర్మాణంలో ఉన్న నూతన పీహెచ్‌సీ భవనాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యేను పాఠశాల ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచన, డీఎంఅండ్‌హెచ్ఓ సుజాత, డీపీవో రవీందర్, ఎంపీడీవో నర్సయ్య, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పీహెచ్‌సీ డాక్టర్ బియాబాని ఉన్నారు.

## నగరాభివృద్ధికి సహకరించాలి

- కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు కరీంనగర్ మేయర్ సునీల్‌రావు విజ్ఞప్తి

సంజయ్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న మేయర్

కార్పొరేషన్, జూన్ 20: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను గురువారం మేయర్ వై సునీల్‌రావు నగరంలోని మహాశక్తి ఆలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాకప్పి అభినందించారు. నగరాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తిచేశారు. ముఖ్యంగా స్మార్ట్‌సిటీ పనులకు కేంద్రం నుంచి నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్పొరేటర్‌గా పనిచేసిన సంజయ్ కేంద్ర మంత్రి స్థాయికి ఎదగడం గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన వెంట కార్పొరేటర్లు జితేందర్, బండ సుమ రమణారెడ్డి, కాసర్ల ఆనంద్ ఉన్నారు.

## ఆలయాల్లో కేంద్ర మంత్రి బండి పూజలు

కమాన్‌చౌరస్తా, జూన్ 20 : జిల్లా కేంద్రంలోని పలు ఆలయాల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం మహాశక్తి ఆలయంలో, ఆ తర్వాత ప్రకాశం గంజ్ గణపతి ఆలయం, పాతబజార్ శివాలయంలో, కమాన్ సమీపంలోని రామేశ్వరాలయాలను సందర్శించారు. ఈ సందర్భం గా ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

పాత బజార్ శివాలయంలో పూజలు చేస్తున్న కేంద్ర మంత్రి సంజయ్

## 'ఆయుష్' ఆధ్వర్యంలో యోగా ర్యాలీ

ర్యాలీ తీస్తున్న ఆయుష్ సిబ్బంది

విద్యానగర్, జూన్ 20: పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాంనగర్ ఆయుష్ వైద్యశాల ఆధ్వర్యంలో వేదం పార్టీ విద్యార్థులు నగరంలో ర్యాలీ తీశారు. బ్యానర్లు, ప్లకార్డులతో యోగాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యునాని ఆయుర్వేద సీనియర్ వైద్యాధికారులు డాక్టర్ యస్రబ్ సుల్తానా, డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ జూన్ 21న అంబేద్కర్ స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం 7 గంటలకు యోగా శిక్షణ ఉంటుందన్నారు. ప్రజలు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఇక్కడ ఆయుష్ వైద్యశాల సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి

విద్యార్థినికి ఆల్బెండజోల్ మాత్ర వేస్తున్న కలెక్టర్

విద్యానగర్, జూన్ 20: విద్యార్థులందరికీ వైద్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. గురువారం సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసే కార్యక్రమాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నగర మేయర్ వై సునీల్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ శుభ్రత పాటించాలని సూచించారు. గురువారం మాత్రలు వేసుకుని వారు ఈనెల 27న వేసుకోవాలని పేర్కొన్నారు. స్థానిక కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డీఈవో జనార్దన్‌రావు, డీఐఓ సాజిదా అతహరి, సల్ల రవీందర్, కార్పొరేటర్లు బండారి వేణు, కచ్చు రవి, సెక్టోరల్ అధికారి అశోక్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ నాజియా ఫాతిమా, ఎంఈవో మధుసూదనా చారి, ఆర్బీఎస్ కే డాక్టర్లు తదితరులు ఉన్నారు.

# నులిపురుగు రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- నేషనల్ డీవార్మింగ్ డేలో అధికారులు, ప్రజాప్రతినిధులు
- విద్యాసంస్థల్లో విద్యార్థులకు మాత్రల పంపిణీ

జమ్మికుంట: ఆల్బెండజోల్ మాత్ర వేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

జమ్మికుంట, జూన్20: అర్హులైన చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించి, నులిపురుగు రహిత సమాజాన్ని నిర్మిద్దామని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంతో పాటూ మండలంలోని పాఠశాలల్లో నులిపురుగుల దినోత్సవాన్ని వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చైర్మన్ హాజరై విద్యార్థులకు మాత్రలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పిల్లల్లో నులిపురుగులు ఉండడం వల్ల కడుపునొప్పి, వాంతులు, తదితర సమస్యలతో ఇబ్బంది పడుతారని తెలిపారు. ఇక్కడ వైద్యారోగ్య శాఖ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఉన్నారు.

**మాత్రలు వేయించాలి ..**

కొత్తపల్లి, జూన్ 20: ఒకటి నుంచి 19 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కొత్తపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జడ్పీ స్కూల్ విద్యార్థులకు గురువారం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ వైద్యురాలు మౌనిక ఆల్బెండజోల్ మాత్రల వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇక్కడ ఏఎన్ఎం ఉమ, భోగ సుదర్శన్ ఉన్నారు.

మానకొండూర్, జూన్ 20: నేషనల్ డీవార్మింగ్ డే సందర్భంగా గురువారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లోని 19 ఏండ్లలోపు వయస్సు గల విద్యార్థులకు వైద్య సిబ్బంది, ఆయా పాఠశాలల యాజమాన్యం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ రోజు మాత్రలు వేసుకోని పిల్లలను గుర్తించి ఈ నెల 27న వేస్తామని వైద్యసిబ్బంది తెలిపారు. మానకొండూర్ బాలిక లహైస్కూల్‌లో సీహెచ్‌వో రాజానాయక్ విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేశారు.

చిగురుమామిడి, జూన్ 20: మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం విద్యార్థులు, చిన్నారులకు గురువారం ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. చిగురుమామిడి ప్రభుత్వ పాఠశాలలో ఎంపీపీ కొత్త వినీతా శ్రీనివాస్‌రెడ్డి, మండల వైద్యాధికారి విప్లవశ్రీ, ఎంపీడీవో మధుసూదన్ మాత్రలుపంపిణీ చేశారు. మండలంలో 3986 మందికి అల్బెండజోల్ మాత్రలు వేశామని మండల వైద్యాధికారి విప్లవశ్రీ తెలిపారు.

గంగాధర, జూన్ 20 : మండలంలోని మధురానగర్ పరిధిలోని పత్తికుంటపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నేషనల్ డీవార్మింగ్ డే నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి సెంటర్‌లోని చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. కార్యక్రమంలో ఆరోగ్య, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఇల్లందకుంట: మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 19 సంవత్సరాల్లోపు పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. పీహెచ్‌సీ పరిధిలో 1886 మందికి మాత్రలు వేసినట్లు వైద్యసిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు తులసిదాసు, కళ్యాణ్, శ్యామల తదితరులు ఉన్నారు.

వీణవంక, జూన్ 20:మండలంలోని వీణవంక, చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. వీణవంక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డా.వరుణ, చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డా.కీర్తన మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిశుభ్రంగా ఉండడంతోనులిపురుగులు వృద్ధి చెందుతాయని, జీర్ణ వ్యవస్థపై ప్రభావం చూపి అనారోగ్యానికి దారి తీస్తుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వీణవంక, చల్లూరు పాఠశాలల హెచ్ఎంలు పులి అశోక్‌రెడ్డి, సంపత్ కుమార్‌చారి పాల్గొన్నారు.

కొత్తపల్లి: విద్యార్థికి మాత్ర వేస్తున్న బల్దియా చైర్మన్ రాజు

గంగాధర: అంగన్‌వాడీ కేంద్రంలో..

## బల్దియాపై ఎంఐఎం జెండా ఎగరేస్తాం

కలెక్టరేట్, జూన్ 20: నగర పాలక సంస్థ ఎన్నికల్లో అన్ని డివిజన్లలో సమన్వయంతో పనిచేసి, బల్దియాపై ఎంఐఎం జెండా ఎగరేస్తామని, ఆపార్టీ నగర శాఖ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం నగరంలోని ఆపార్టీ కార్యాలయం దారుసలాంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పార్టీ ఆదేశాలు తూచ తప్పకుండా పాటిస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసినట్లు తెలిపారు. దీనిని జీర్ణించుకోలేని కొంతమంది తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తనపై క్రుటలు చేసిన వారే పదవులు కోల్పోయారని, వారిని దేవుడే దండించాడని స్పష్టం చేశారు. కార్యకర్తల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి, అత్యధిక డివిజన్లలో గెలుస్తామన్నారు. 2028 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో సైతం విజయం సాధిస్తామన్నారు. అంతకు ముందు బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు చేసిన మేయర్, కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, యూసుఫ్, అతిఫ్ అతిన, కమ్రెద్దీన్, ఖాజా, ఇబ్రహీం, కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, షర్ఫుద్దీన్, అబ్బాస్ షమీ, అలీబాబా, అజర్, మాజిద్ హుస్సేన్, వాజిద్ అలీ, సాజిద్ ఉన్నారు.

## దుర్గాభవానీ సన్నిధిలో చండీ హోమం

కరీంనగర్ రూరల్: జూన్ 20: నగునూర్ గ్రామ శివారులోని దుర్గాభవానీ దేవాయంలో చండీ హోమాని ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు దంపతులు పాల్గొన్నారు. ఆలయ ఫౌండర్ వంగళ లక్ష్మణ్, సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఊటూర్ పీఏసీఎస్ చైర్మన్ బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరించిన ప్రదీప్‌రెడ్డి

మానకొండూర్ రూరల్, జూన్ 20: ట్రిబ్యునల్ కోర్టు సస్పెన్షన్ ఎత్తేయడంతో మండలంలోని ఊటూర్ పీఏసీఎస్ చైర్మన్‌గా ముద్దసాని ప్రదీప్‌రెడ్డి గురువారం తిరిగి బాధ్యతలు చేపట్టారు. ప్రదీప్‌రెడ్డి నిధులు దుర్వినియోగం చేశాడని సభ్యులు డీసీవోకు ఫిర్యాదు చేశారు. దీంతో డీసీవో ఈ నెల 12న ప్రదీప్‌రెడ్డిని పదవి నుంచి తొలగించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రదీప్‌రెడ్డి వరంగల్ కో ఆపరేటివ్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. విచారణ తర్వాత ట్రిబ్యునల్ తాత్కాలికంగా సస్పెన్షన్‌ను ఎత్తివేసింది. కాగా బాధ్యతలు చేపట్టిన ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల డీసీవో రామానుజాచార్యులు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అనర్హుడిగా ప్రకటించారని ఆక్షేపించారు. ఈ విషయమై కోర్టును ఆశ్రయించి స్టేటస్ ఆర్డర్ తీసుకొచ్చి బాధ్యతలు స్వీకరించాల్సి వచ్చిందన్నారు. రూ. 5 కోట్ల డిపాజి